మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కృష్ణనాయక్

నియామక పత్రాన్ని అందజేస్తున్న కేఎల్ఆర్

కందుకూరు, నవంబర్ 17 : మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కందుకూరు మండల పరిధిలోని పెద్దమ్మ తండాకు చెందిన సభావత్ క్రిష్ణనాయక్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసిన వారి సేవలను గుర్తించి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ మధ్య దళారుల ప్రమేయం లేకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, గణేశ్, మంద సాయి లు, చంద్రశేఖర్, చెన్నారెడ్డి, లచ్చానాయక్, నరేందర్ నాయక్, యుగేంధర్, మదన్‌పాల్‌రెడ్డి, వత్తుల రఘుపతి, పాండురంగారెడ్డి, లాజర్, మహేందర్, రహీమ్ పాల్గొన్నారు.

హన్మగల్ బస్తీ అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడిగా కుమార్

కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బస్తీవాసులు

హయత్‌నగర్, నవంబర్ 17 :హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హన్మగల్ బస్తీ అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడిగా జెనిగె కుమార్ ఎన్నికైనట్లు ఆదివారం తెలిపారు. అభ్యుదయ యువజన సంఘం అధ్యక్ష ఎన్నికల్లో జయ ఈశ్వర్, కాటెపాక నరసింహ, బోడ రవి, గంగని లక్ష్మయ్య, జెనిగె కుమార్ పోటీ పడగా 214 ఓట్లు పోలయ్యాయి. వారిలో జెనిగె కుమార్‌కు 77 ఓట్లు అధికంగా రావడంతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీవాసుల సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని హామీఇచ్చారు.

పిచ్చి మొక్కలు..చెత్త కుప్పలు

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.2.50 కోట్లతో గ్రౌండ్ ఏర్పాటు
- కాంగ్రెస్ సర్కార్‌లో ఆలనాపాలనా కరువు
- గ్రౌండ్ మధ్యలో గుంతలమయం.. ఎటుచూసిన చెత్తాచెదారం..
- పట్టించుకోని మున్సిపల్ పాలకవర్గం
- ఇబ్బందులు పడుతున్న వాకర్స్

బడంగ్‌పేటలోని సిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్‌లో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలతో నిండి ఉన్న దృశ్యం

బడంగ్‌పేట, నవంబర్17: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,50 కోట్లతో గ్రౌండ్‌ను ఏర్పాటు చేయగా ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకొని రెండు ఎకరాల్లో ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటు చేయించారు. ఉద్యమ నేత దివంగత సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రౌండ్‌ను ఏర్పాటు చేయించారు.కాలనీ వాసులు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు. చిన్న పిల్లలు, యువకులు వివిధ రకాల ఆటలు ఆడుకోవడానికి ఉపయోగ కరంగా ఉంది. ప్రైవేట్ విద్యా సంస్థలు ఆటల పోటీలు ఇక్కడే నిర్వహించుకుంటున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు ఇదే గ్రౌండ్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రౌండ్‌ను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో గ్రౌండ్ చుట్టూ మొక్కలు పెట్టారు. ప్రస్తుతం గ్రౌండ్ ఆలన పాలన అధికారులు గాలికి వదిలేశారు. గ్రౌండ్ అంతా చెత్తా చెదారంతో నిండిపోయింది. చెట్లకు కనీసం నీళ్లు పోయాలన్న ధ్యాస మర్చిపోయారు. వాకింగ్ ట్రాక్ అంతా అస్తవ్యస్తంగా మారింది. ఉదయం వాకర్స్ వాకింగ్ చేస్తుంటే దుమ్ములేస్తుందని చెబుతున్నారు. గ్రౌండ్ మధ్యలో గుంతల మయంగా మారింది. ఎక్కడ చూసిన పిచ్చి మొక్కలు, చెత్త కుప్పలు దర్శన మిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్లనేనని వాకర్స్ వాపోతున్నారు. రాత్రి సమయంలో మందు బాబులకు నిలయంగా మారడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాకర్స్‌కు ఇస్తారాకులు, మందు బాటిళ్లు దర్శన మిస్తున్నాయి.

నడుస్తుంటే దుమ్ములేస్తుంది

రోజూ గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తాను. గ్రౌండ్ గురించి ఎవరు పట్టించుకుంటలేరు. గ్రౌండ్‌లో రాళ్లు లేకుండా తొలగించాలి. నడుస్తుంటే దుమ్ములేస్తుంది. అధికారులు పట్టించుకోక పోవడంతో ఇబ్బందికరంగా మారింది. గ్రౌండ్‌ను బాగు చేయాలి.

– నర్సింహ, విశ్రాంత ఉద్యోగి

గ్రౌండ్‌లోనే తినిపడేసిన ప్లేట్లు

చెత్తతో నిండిన వాకింగ్ ట్రాక్

కాలనీలో డెయిరీ ఫామ్ ఏర్పాటు చేయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, నవంబర్ 17 : తమ కాలనీలో పశువుల డెయిరీ ఫామ్ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయిత్రీనగర్ ఫేజ్4 కాలనీవాసులు కోరారు. ఆదివారం కాలనీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమ కాలనీలో డెయిరీ ఫామ్ పెట్టేందుకు యత్నిస్తుండగా కాలనీవాసులు అభ్యంతరం చెప్పగా వారిని దుర్భాషలాడుతూ దురుసుగా ప్రవర్తించారన్నారు. వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పశువుల కొట్టం ఏర్పాటు చేస్తే ప్రజలు ఎన్నో రకాలుగా అవస్థలు పడతారన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగీ లాంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతోపాటు, మురుగునీటి సమస్య తలెత్తుతుందన్నారు. కాలనీలో దుర్వాసన వస్తదని తెలిపారు. అధికారులు, నాయకులు తమ కాలనీపై దృష్టిపెట్టాలని కోరారు.

పేదోళ్ల తో పెట్టుకున్నోడు ముందట పడలేదు

చైతన్యపురిలో పర్యటించి మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్, నవంబర్ 17: పేదోళ్లతో పెట్టుకున్నోడు ఎవడూ ముందల పడలేదని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఉదయం మూసీ పరీవాహక చైతన్యపురి ప్రాంతంలో పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి నడమంత్రాన సీఎం పదవి దక్కిందని, ఎక్కడికి పోతావ్ రేవంత్ మిడిసి పడకు.. నీకు అధికారం ఇచ్చింది ఐదేళ్లే అందులో ఏడాది అప్పుడే పూర్తయింది.. అధికారం, ఆస్తులు, హోదా పోయేటప్పుడు నీ వెంటరావని విమర్శించారు. అహంకార పూరిత మాటలతో ప్రజాక్షేత్రంలో తిరగలేరని అన్నారు. బుల్డోజర్లు వచ్చేది తమ మీదకు కాదని, కాంగ్రెస్ మీదకేనని ప్రజలు పాతరేసే రోజు వస్తున్నాయన్నారు. మూసీని బాగు చెయ్యి కానీ ఇండ్లు కూల్చవద్దన్నారు. కార్పొరేటర్లు నర్సింహ గుప్తా, పవన్, సామ రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చదువుతో పాటు.. ఆధ్యాత్మిక చింతన ఉండాలి

విద్యార్థులకు చదువుతో పాటు ఆధ్యాత్మిక చింతన కూడా ఎంతో అవసరమని జీఎంఆర్ చిన్మయ విద్యాలయ ఆచార్యులు బ్రహ్మచారి విముక్త చైతన్య అన్నారు. చిన్మయ మిషన్ మార్గదర్శకాలతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని జీఎంఆర్ చిన్మయ విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత పారాయణ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య బ్రహ్మచారి విముక్త చైతన్య మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో నేరాలు, ఘోరాలు, పాశ్చాత్య విష సంస్కృతి పెరిగిపోతున్నాయని, వీటి ప్రభావం భావితరాలపై పడకుండా ఉండాలంటే విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతన అలవాటు చేయాలన్నారు. విద్యాలయ ప్రిన్సిపాల్ ఆర్.సుమతి మాట్లాడుతూ చిన్మయ మిషన్ మార్గదర్శకాల మేరకు నిర్వహించిన భగవద్గీత పారాయణ పోటీలలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం

140మంది విద్యార్థాలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులని, జీఎంఆర్ చిన్మయ విద్యాలయ నుంచి 5వ తరగతి విద్యార్థి శ్రవంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు.

–సిటీబ్యూరో, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ)

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

హయత్‌నగర్, నవంబర్ 17 : గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో ఆదివారం హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా పరీక్షా కేంద్రాల్లో ఎగ్జామ్స్ ప్రశాంతంగా జరిగాయి. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 సెంటర్లు ఏర్పాటు చేయగా 5,832 మంది పరీక్షా రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 3,375 మంది విద్యార్థులు హాజరు కాగా 2,457 మంది గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ స్కూల్‌లో జరుగుతున్న గ్రూప్-3 ఎగ్జామ్ సెంటర్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

వర్డ్ అండ్ డీడ్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నారాయణరెడ్డి

మందుబాబులతో రోడ్లు అపరిశుభ్రం

వీరభద్రనగర్‌కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న వైన్స్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 17: వైన్స్, బార్లలో మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు కాలనీల్లోకి వెళ్లే రోడ్లలో మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్గంధభరితమైన వాతావరణం నెలకొంటుందని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వీరభద్రనగర్‌కాలనీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న వైన్స్‌తో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు చేసిన ఫిర్యాదు మేరకు సదరు ప్రాంతాన్ని కార్పొరేటర్ ఆదివారం శానిటేషన్ విభాగం డీఈ నీలిమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైన్స్‌లో మద్యం సేవించిన మందుబాబులు వీరభద్రనగర్ కాలనీకి వెళ్లే మార్గంలో మూత్ర విసర్జన చేయడం, రోడ్ల పైనే మందు సేవించడం వలన అటువైపు నుంచి మహిళలు నడువలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న మందు బాబులపై పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సరైన వసతులు కల్పించకుండా వైన్స్ నిర్వహిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి భాస్కర్, భరత్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, జీహెచ్ఎంసీ జవాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట, నవంబర్ 17: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా చంపాపేట విద్యుత్ సౌద నుంచి సరఫరా అవుతున్న 11కేవీ చంపాపేట పద్మనగర్ ఫీడర్ పరిధిలోని పద్మనగర్, రాఘవేంద్ర కాలనీ, క్రాంతినగర్, కేకే ఎన్‌క్లోవ్, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీ, జ్యోతినగర్, బంగార్ ఎన్‌క్లోవ్, నిర్మలానగర్, శ్రీనిధి కాలనీలలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి, సాయంత్రం 5 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు చంపాపేట ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఇదే విధంగా అంజిరెడ్డి కాలనీ ఫీడర్ నుంచి ప్రెస్ కాలనీ, పవన్‌పురి కాలనీ, విష్ణుపురికాలనీ, మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, న్యూ పద్మానగర్ కాలనీలకు సరఫరా అవుతున్న 11కేవీ విద్యుత్ సరఫరాలో ఉదయం 10 గంటల నుంచి, మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ వెల్లడించారు.

మారెట్లోకి 'డాజ్లింగ్ డిజైర్'

మన్సూరాబాద్, నవంబర్ 17: మారుతీ సుజుకి ఇండియా 'డాజ్లింగ్ డిజైర్' సరికొత్త మోడల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఎల్బీనగర్‌లోని మారుతీ సుజుకి ఎరినా కళ్యాణి మోటర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాజ్లింగ్ డిజైర్ కారును జబర్దస్త్ ఫేమ్ వర్ష ఆవిష్కరించారు. వర్ష మాట్లాడుతూ బడ్జెట్ ఫ్రెండ్లీ, ఫ్యామిలీకి ఎంతో కంఫర్ట్, లగ్జరీ ఫీచర్స్‌తోఓ మారుతి సుజుకి ఇండియా తన సరికొత్త కారు డాజ్లింగ్ డిజైర్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చిందన్నారు. కళ్యాణి మోటర్స్ సీఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాజ్లింగ్ డిజైర్ సరికొత్త బెంచ్ మార్క్‌ను సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఏజీ ఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వచ్చేనెల 1న మాలల బహిరంగ సభ

కందుకూరు, నవంబర్ 17 : హైదరాబాద్‌లో మాలల భారీ బహిరంగ సభను డిసెంబర్ 1వ తేదీన నిర్వహించి మాలల సత్తాను చాటుతామని మాలల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ తెలిపారు. మండల కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాలులో ఆదివారం మండల మాల సంఘాల కన్వీనర్ గాదె కుమార్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. మాలలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను మరవద్దని కోరారు. మాలల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 100కోట్లు కేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఎస్సీలకు కావాల్సింది వర్గీకరణ కాదని దళితుల సమగ్రాభివృద్ధి జరగాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లను 15శాతం నుంచి 25శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.మాలలను అణిచివేయడానికి మంద క్రిష్ణ మాదిగ గత ఎన్నికల్లో బీజేపీకి ప్రచారం చేశారని ఆయనను నమ్మి మోసపోవద్దని కోరారు. డిసెంబర్ 1న 10లక్షల మందితో జింఖానా గ్రౌండ్‌లో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గ మాలల ఉద్యోగ సంఘాల నాయకులు యాలాల శ్రీశై లం,గాడి లక్ష్మయ్య,రాములు, యాద య్య,దారా బాల్‌రాజ్, నర్సింహ, మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులు యాలాల శ్రీనివాస్, పాండు, శ్రీనివాస్, గుయ్యని సామయ్య, పాండు,పాశం శ్రీనివాస్, విష్ణు, రవి, రాజులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాలల ఐక్యవేదిక నాయకులు

పేదల ఇండ్లను కూలిస్తే ఊరుకోం

మలక్‌పేట, నవంబర్ 17: మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న ప్రభుత్వ చర్యలతో మూసీ పరీవాహక ప్రజలు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారని, వారికి భరోసా కల్పించేందుకే బీజేపీ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టిందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బస్తీ నిద్ర కార్యక్రమంలో శనివారం సాయంత్రం మూసారాంబాగ్‌లోని ఈస్ట్ ప్రశాంత్‌నగర్, వడ్డెరబస్తీ, ఫ్రెండ్స్ కాలనీ, వాంబే బస్తీల్లో ఆయన పర్యటించి మూసీ బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. శాలివాహననగర్‌లోని పేదల బస్తీలో బస్తీ నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం బస్తీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు భరోసా కల్పించేందుకు నగరంలోని 20 ప్రాంతాల్లో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు బస్తీ నిద్రలు చేయటం, ఇది ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. మూసీలో కూల్చివేతలకు అడ్డుపడితే బుల్డోజర్లు ఎక్కిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారని, ఎదుర్కోవడానికి బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో రూ. లక్షా యభై వేల కోట్లను ఖర్చుచేస్తామనటం కాంట్రాక్టర్ల జేబులు నింపడానికేనని అన్నారు. మూసీ అభివృద్ధి, ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, చెరువులను ఆక్రమించి నిర్మించిన ఇండ్లను కూల్చివేస్తే తాము అడ్డుకోమన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి

మలక్‌పేట, నవంబర్ 17: తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్(టీఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 22న వరంగల్‌లో నిర్వహించనున్న విద్యార్థి యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని టీఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ కోరారు. టీఎస్ఎస్ఏ గ్రేటర్ అధ్యక్షుడు మేడి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం స లీంనగర్‌లోని టీఎస్ఎస్ఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై టీఎస్ఎస్ఏ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని, గురుకులాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల గొంతుకగా పోరాటం చేస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తూ, విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి విద్యా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమించటానికే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జిగా ఉన్న నాగరాజును పూర్తిస్థాయి అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్, సహాయ కార్యదర్శులు జాను, సతీశ్, వేణు, భాను పాల్గొన్నారు.

నాగరాజుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న మహేశ్‌కుమార్

ఆర్కేపురంలో 4కే వాక్ పాతన్

ఆర్కేపురం, నవంబర్ 17 : ఆర్యవైశ్య సంఘం వాసవి కాలనీ ఆధ్వర్యంలో 4కే వాక్ పాతన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ 4కే వాక్ పాతన్ కార్యక్రమంలో 500 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గౌరిశెట్టి అరుణ్, కమిటీ సభ్యులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆర్యవైశ్య సంఘం వాసవి కాలనీ ఆధ్వర్యంలో 4కే వాక్ పాతన్‌ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, తమ్మన్న శ్రీధర్, వెంకటేశ్వర్లు,లక్ష్మీ సుజాత, ఓరుగంటి లక్ష్మి, పూసర్ల లక్ష్మి, శ్రీకాంత్, శివకుమార్, దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదు'

కందుకూరు. నవంబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ పేరిట రైతులకు సమాచారం ఇవ్వకుండా ఎలా సర్వే నిర్వహిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రశ్నించారు. శనివారం అధికారులు రాచులూరు, బేగంపేట్ గ్రామాల్లో రైతులకు సమాచారం ఇవ్వకుండానే వారి పొలాల్లో సర్వే నిర్వహించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. న్యాయ పరంగా రైతుల పక్షాన పోరాడి అండగా ఉంటామని తెలిపారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను లాక్కొని నామమాత్రం ధరను చెల్లించిడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.రైతులకు న్యాయం జరిగే వరకు అధికారులు రైతుల పొలాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అంగీకరించిన అనంతరం భూములను తీసుకొని ఫోర్త్ సిటీకి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులు, రైతుల , ప్రభుత్వం మధ్య సమన్వయకర్తలుగా ఉండాలని సూచించారు.రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని పేర్కొన్నారు.

IN THE COURT OF THE 19TH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.
O.S. NO. 582 OF 2013

Between:
Sree Raghavendra Housing Enterprises, Represented by its Managing Partner, Sri T. Satyanarayana ...Plaintiff
AND
K. Laxmi Kantha Rao (died per LRs) & others ...Defendants

To
1. Smt. Baindla Akkamma w/o Late B. Babaiah Aged about 83 years, ...(Defendant No.3)
2. Sri Baindla Krishna S/o Late B. Babaiah Aged about 58 years, ...(Defendant No.4)
3. Sri Baindla Swamy @ Satyam S/o Late B. Babaiah Aged about 63 years, ...(Defendant No.5)
4. Sri Baindla Narasimha S/o Late B. Babaiah Aged about 56 years, ...(Defendant No.6)
(Defendant Nos. 3 to 6 are all R/o H.N. 16-11-871, Moosarambagh, Hyderabad City.TG)
5. Sri N. Ramchander Goud S/o M. Rajalingam, Major, R/o H.No.16-2-741/B/1, Asmangadh, Gaddiannaram, Hyderabad City-TG., ...(Defendant No.7)

WHEREAS, the above named Plaintiff has instituted a Suit Against you for Specific Performance of the Suit Agreement of Sale executed by you in respect of the Suit Schedule Landed Property and for other Consequential Reliefs.

AND WHEREAS, as you the Defendant Nos. 3 to 7 are evading to receive the Summons Sent to you, the Hon'ble Court has Ordered substituted Service of Summons against the Defendant Nos. 3 to 7 by way of Publication.

TAKE NOTICE that, the above Suit Pending Stands Posted to 2nd December, 2024 for your appearance and as such, Take notice and be present in the above said Court on 02-12-2024 at 10.30 Am or appear through your Advocate duly instructed to answer all material questions relating to the above said Suit and in default of your appearance on the day afore mentioned, the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- K. RAMESH, B.Com. LL.B, Advocate,
R/o Flat No.305, 3rd Floor, Raghavendra's Pear Palace, King Koti, Hyderabad-500 029.
(Mobile No. 8520825251)
Counsel for Plaintiff

PUBLIC NOTICE

The General public is hereby informed that my clients 1) Smt. B. Poornima W/o B. Sudhakar and 2) Sri Bavikadolla Sudhakar S/o Late B. Ramaswamy both R/o H.No. 13-2-267/A/89/2, Shivlal Nagar, Hyderabad have entered into an Agreement of Sale with the owners 1) Smt. Bhagavathi Lalitha W/o Late B. Srinivasa Rao, 2) Smt. Kanakadandi Usha Kamakshi W/o K.R.B.B. Sarma, 3) Sri Bhagavathi Sathya Murthy S/o Late B. Rama Mohan Rao, 4) Smt. Parvathi Adwant W/o Ramesh Adwant and 5) Sri Bhagawathi Krishna Kumar S/o Late B. Rama Mohan Rao All R/o Hyderabad to purchase House No. 16-11-578/3 consisting Ground and First Floors, on Plot No.3, admeasuring 434.66 Sq. Yards, having plinth area of 2000 Sq. Feet, situaded at Gaddiannaram Malakpet, Hyderabad and substantial earnest amount has been paid to the owners. If any Person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (07) days from the Date here of, failing which my clients will proceed to get sale deed registered and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

M/s. Dhirendra Singh, Advocate & Associates, H.No. 14-1-367/1, New Aghapura, Hyderabad-01, Ph.No. 9490932931
Date: 18.11.2024